వడ్డె ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకం

గూడూరు: ఓబన్న చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న వడ్డెరలు

మహబూబాబాద్ రూరల్/ గూడూరు, జనవరి 11 : స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకమని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఓబన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జిల్లా అధికారులు నరసింహస్వామి, పురుషోత్తం, శ్రీనివాస్ రావు పాల్గొన్నారు. గూడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఓబన్న జయంతి వేడుకలు వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం స్థానిక సీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వడ్డెర సంఘ మండల అధ్యక్షుడు వల్లెపు శ్రీనివాస్ మాట్లాడుతూ ఓబన్న పోరాట స్ఫూర్తి ఆదర్శమన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి సూర గంగయ్య, సంపంగి రాంచందర్, సూర మల్లయ్య, సంపంగి రాములు, సూర శ్రీనివాస్, వల్లెపు నాగరాజు, సాంబయ్య, సూరయ్య, దేవరాజ్, రవి, శ్రీను, లక్ష్మణ్, మహేందర్, అఖిల్, ధర్మేందర్, సాంబయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ఇనుగుర్తి: పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

ఇనుగుర్తి/మహబూబాబాద్ రూరల్, జనవరి 11 : ఇటీవల మృతిచెందిన బీఆర్ఎస్ నాయకుల కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ శనివారం పరామర్శించారు. ఇనుగుర్తి మండలం కోమటిపల్లికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి, ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు నీలం వెంకన్న అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ శనివారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. 2క్వింటాళ్ల బియ్యం అందజేశారు. కేసముద్రం మాజీ జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షుడు నజీర్, కముటం శ్రీను ఉన్నారు. మహబూబాబాద్ మండలం బాబునాయక్ తండాకు చెందిన చందు అనారోగ్యంతో మృతిచెందాడు. బాధిత కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు లునావత్ అశోక్‌నాయక్, మల్సూర్, ఉప్పలయ్య, వెంకన్న పాల్గొన్నారు.

ఇద్దరికి నేషనల్ ప్రీమియర్ అవార్డులు

అవార్డు అందుకుంటున్న కోండ్ర ఎల్లయ్య


అవార్డు అందుకుంటున్న దైద హర్షిత్

మహబూబాబాద్ రూరల్, జనవరి 11: పట్టణానికి చెందిన దళితరత్న కోండ్ర ఎల్లయ్య శనివారం హైదరాబాద్‌లో పోరుపల్లి రవిశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేషనల్ ప్రీమియర్ ఉత్తమ అవార్డ్ ఆ సంస్థ ఫౌండర్ రవి చేతులమీదుగా అందుకున్నారు. పలు స్వచ్ఛంద సంస్థల్లో 30 ఏళ్లుగా సేవలు చేసిన వారిని ఆ సంస్థ ఆధ్వర్యంలో అవార్డ్‌లకు ఎంపిక చేశారు. అవార్డు అందుకున్న కోండ్ర ఎల్లయ్యకు పలువురు అభినందనలు తెలిపారు. పట్టణంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన దైద హర్షిత్ చిన్నప్పటి నుంచి ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటుతున్నందున బెస్ట్ పర్యావరణ ప్రేమికుడి నేషనల్ అవార్డు హైదరాబాద్‌లో అందుకున్నాడు.

యువతి అదృశ్యం

డోర్నకల్, జనవరి 11: మండలంలోని జోగ్యతండాకు చెందిన ఓ యువతి అదృశ్యమైనట్లు శనివారం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎస్సై వంశీధర్ తెలిపిన కథనం ప్రకారం.. తండాకు చెందిన బీ జయంతి ఈనెల 6వ తేదీన మిర్చితోట వద్దకు వెళ్లి మధ్యాహ్నం ఇంటికి వచ్చింది. ఆతర్వాత కుటుంబ సభ్యులకు చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయింది. బంధువులు, స్నేహితులు ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. యువతి తల్లి విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, GUDIPELLY DHARMA REDDY (Old Name) S/o GUDIPELLY CHANDRA REDDY, R/o H.No. 2-86, NACHINAPALLE, DUGGONDI, WARANGAL District 506331,TS. Have changed my name as GUDIPELLI DHARMAREDDY (New Name) S/o GUDIPELLY CHANDRA REDDY.
NTW-000

PLOTS FOR SALE

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

వృద్ధాశ్రమము

★హన్మకొండ వడ్డెపల్లి నందు ఆధునిక వసతులతో గత పది సంవత్సరాల నుండి 50 మంది వృద్ధులకు సేవలు అందిస్తూ నూతనంగా బ్లాకు అందుబాటులోకి తేవడం జరిగింది. సంప్ర: సెల్: 9848444020, 9110551507
NTW-326547

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ప్రభుత్వ విప్ చెప్పినా ఆగని అక్రమ దందాలు

- యథేచ్ఛగా నల్లబెల్లం, పీడీఎస్ బియ్యం, ఇసుక అక్రమ తరలింపు
- ఉక్కుపాదం మోపాలని గతంలో ఆదేశించిన ప్రభుత్వ విప్
- అక్రమార్కులకు సహకరిస్తున్న నాయకులు, అధికారులు

పోలీసులు పట్టుకున్న పీడీఎస్ బియ్యం లారీ(ఫైల్)

ఇసుక ట్రాక్టర్లు సీజ్ చేసిన సిబ్బంది (ఫైల్)

నర్సింహులపేట, జనవరి 11: డోర్నకల్ నియోజకవర్గంలో దందాలు అడ్డూ అదుపు లేకుండా కొనసాగుతున్నాయి. నర్సింహులపేట, చిన్నగూడూరు మండలాల్లోని ఆకేరువాగు నుంచి రాత్రీ పగలు తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. మరిపెడ మండల కేంద్రంలో పోలీసులు ఇటీవల గంజాయిని భారీగా పట్టుకున్నారు. పీడీఎస్ బియ్యాన్ని లబ్ధిదారుల వద్ద రూ.10కు కొనుగోలు చేసి కొందరు రాత్రికి రాత్రే తరలిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

ప్రభుత్వ విప్ హెచ్చరించినా..

అక్రమదందాలపై ఉక్కుపాదం మోపాలని, పార్టీలకతీతంగా ఎవరు దందా చేసినా చట్టపరమైన చర్యలు తప్పవని ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రునాయక్ హెచ్చరించినా ఆగడం లేదు. దందాలను అరికట్టాల్సిన కొందరు నాయకులు, అధికారులే కొమ్ముకాస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. పల్లెల్లో గుడుంబా విచ్చలవిడిగా లభిస్తుండడంతో నాటుసారా వ్యసనపరులు పండుగ చేసుకుంటున్నారు. ఖరీదైన కార్లలో బియ్యం, నల్లబెల్లం తరలిస్తూ పట్టుబడిన ఘటనలు ఉన్నాయి. ఎక్సైజ్ అధికారులు స్పందించకపోవడంపై మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇసుక, నల్లబెల్లం, బియ్యం వ్యాపారులతో నెలకు రేటు మాట్లాడుకొని ఈ దందాకు అధికారులు సహకరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకోకుంటే మరింత పెరిగే ప్రమాదం ఉందని ప్రజలు అంటున్నారు.

భారీగా నల్లబెల్లం పట్టివేత?

నర్సింహులపేట మండలం పెద్దనాగారం రెవెన్యూ పరిధిలోని సేవాలాల్ దేవస్థానం సమీపంలో శనివారం తెల్లవారుజామున కారుతోపాటు మరో వాహనంలో వంద బస్తాల నల్లబెల్లాన్ని పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం. బొలెరో వాహనంతోపాటు ఖరీదైన కారులో సీట్ల కింద వేసుకుని వెళ్తున్న సమాచారంతో దాడులు నిర్వహించి బెల్లంతోపాటు వాహనాలు పట్టుకున్నట్లు సమాచారం. వాహనాలతోపాటు కొందరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారని తెలిసింది.

నల్లబెల్లం పట్టివేత.. ఆరుగురిపై కేసు

నల్లబెల్లం తరలిస్తుండగా పట్టుకొని ఆరుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై సురేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బోల్‌బోడ్క తండా జీపీ పరిధి పూజలితండాలో పెట్రోలింగ్ చేస్తుండగా బాధావత్ లక్ష్మ తన పొలం నల్లబెల్లం డంప్ చేస్తున్నాడు. పోలీసుల వాహనాన్ని చూసి పారిపోతుండగా పట్టుకున్నారు. బొలేరో 25బస్తాలు, కారులో 10 బస్తాలు, 25 డంప్ చేసి బెల్లం బస్తాలతోపాటు 50కేజీల పటిక స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. బెల్లం అమ్ముతున్న బాదావత్ చోక్లాతో పాటు లక్ష్మ, రవితోపాటు నల్లబెల్లం రవాణాకు సహకరిస్తున్న వాహన యజమానులైన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నీజ్ చేసిన వాహనాలతోపాటు నిందితుల అరెస్ట్ చూపుతున్న ఎస్సై సురేశ్, పోలీసులు

సెలవుల్లో పిల్లలపై కన్నేసి ఉంచాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 11 : సంక్రాంతి పండుగకు విద్యార్థులకు స్కూళ్లు సెలవులు ఇచ్చినందున తల్లిదండ్రులు వారిపై ఓ కన్నేసి ఉంచాలని ఎస్సీ సుధీర్ రాంనాథ్ కేకన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పండుగ సమయంలో పేరెంట్స్ పనిలో ఉన్నా పిల్లలకు ఎలాంటి ప్రమాదాలు జరకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో బావులు, చెరువుల్లో ఈత కొట్టేందుకు పంపొద్దని సూచించారు. మైనర్లకు వాహనాలు అప్పగించొద్దని, బైక్ తాళాలు కనిపించకుండా దాచిపెట్టాలన్నారు.

శ్లోక కిడ్జ్ ప్లే స్కూల్‌లో సంక్రాంతి సంబరాల్లో విద్యార్థులతో సిబ్బంది

శ్లోక కిడ్జ్ ప్లే స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

మహబూబాబాద్ రూరల్, జనవరి 11 : పట్టణంలోని సీవీ రామన్ శ్లోక కిడ్జ్ ప్లే స్కూల్‌లో శనివారం సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు తెలుగుతనం ఉట్టిపడేలా హరిదాసుల వేషధారణతో సందడి చేశారు. రంగరంగుల గాలిపటాలు ఎగురవేశారు. విద్యార్థుల నృత్యాలు అలరించాయి. విద్యార్థులతో భోగి మంటలు వేయించారు. పాఠశాల ప్రిన్సిపాల్, డైరెక్టర్ జాస్తి ఉమాదేవి, కరస్పాండెంట్ రమణ పాల్గొన్నారు.

చైనా మాంజా విక్రయిస్తే చర్యలు

పతంగుల షాపులో తనిఖీ చేస్తున్న సీఐ రవికుమార్, ఎస్సై తిరుపతి

బయ్యారం, జనవరి 11: చైనా మాంజా విక్రయిస్తే చర్యలు తప్పవని గార్ల, బయ్యారం సీఐ రవికుమార్ హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చైనా మాంజాతో వాహనదారులు, పిల్లలు, పక్షులు మృతిచెందుతున్నట్లు తెలిపారు. పోలీసుల పనితీరు, సలహాలు సూచనలు తీసుకునేందుకు ప్రభుత్వం క్యూఆర్ కోడ్ రూపొందించిందని, ఆ క్యూఆర్ కోడ్ పోస్టర్లను గ్రామాల్లోని కూడళ్ల వద్ద ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బయ్యారం, గంధంపల్లిలోని పలు షాపుల్లో చైనా మాంజాపై తనిఖీలు జరిపారు. ఎస్సై తిరుపతి ఉన్నారు.

మల్లయ్యకు సత్కారం

మల్లయ్యను సత్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కురవి, జనవరి 11: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కిన్నెర మల్లయ్య సావిత్రిబాయి పూలే ఎక్సలెంట్ జాతీయ అవార్డు అందుకున్నారు. ఈమేరకు శనివారం మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమ కళాకారుడు పేర్ల గణేశ్, బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన శ్రీశైలం, బీఆర్ఎస్ నల్లెల్ల గ్రామ అధ్యక్షుడు నిమ్మలగంటి కృష్ణమూర్తి ఘనంగా సత్కరించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు మిరియాల శ్రీనివాస్, జర్నలిస్టులు గండమల రోశయ్య, పిడమర్తి ఉపేందర్, రవి పాల్గొన్నారు.

రైతులు అధైర్య పడొద్దు

మహబూబాబాద్ రూరల్, జనవరి 11 : రైతులు అధైర్య పడొద్దని భారత్ వికాస్ పరిషత్ తెలంగాణ అధ్యక్షుడు దాసుగారి సతీష్ అన్నారు. శనివారం పట్టణంలోని భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో రైతు సంఘాలకు ఉచిత పవర్ స్ప్రే పరికరాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాటాడారు. డాక్టర్ రవీందర్, నాగేందర్, రామకృష్ణ, శ్రీనివాస్, గణేశ్ పాల్గొన్నారు.

భూమి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

మాట్లాడుతున్న న్యాయవాది వాసం ఆనంద్‌కుమార్

గంగారం, జనవరి 11: ఆదివాసీలు భూమి చట్టాలపై అవగాహన కలిగి కలిగి ఉండాలని న్యాయవాది వాసం ఆనంద్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని పుట్టల భూపతి గ్రామంలో పూనెం సందీప్ అధ్యక్షతన భూ సమస్యలు–భూరికార్డుల చట్టాలపై అవగాహన సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో భూములు సర్వే చేసి వాస్తవ హక్కుదారులైన గిరిజనులకు భూహక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. పుట్టల భూపతి గ్రామాన్ని 2014 నుంచి 2016 వరకు ప్రతి ఇంటిని సర్వే చేసి భూసమస్యలపై ఇంటి యజమానిని అడిగి తెలుసుకున్నామని, హక్కుదారులకు గిరి వికాస్ పథకంలో త్రీఫేజ్ కరెంట్ ఇచ్చి పంటలకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్జిసిటీ డీఈ ఎట్టి వెంకన్న, తుడుందెబ్బ నాయకులు పడిగ వెంకన్న, మాడే భిక్షపతి, గ్రామ పెద్దలు కల్తి గాదయ్య, సోలం రాజయ్య, నరేశ్, సాయి, ప్రవీణ్, ఈసం మహేశ్ పాల్గొన్నారు.

సంక్రాంతి క్రికెట్ పోటీలు ప్రారంభం

నర్సింహులపేట/ మరిపెడ, జనవరి 11: గ్రామాల్లో సంక్రాంతి సందర్భంగా క్రికెట్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. నర్సింహులపేట మండలం గోపతండా జీపీ పరిధిలో నవ తెలంగాణ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను ఎస్సై సురేశ్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ యువత బాగా చదువుకుని, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మరిపెడ మండలం గిరిపురంలో అంబేద్కర్ యువ సేనా ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను పీవీఎన్ శాస్త్రితో కలిసి ఎస్సై బొలగాని సతీష్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. పట్ట రమేశ్, మహేందర్, రామకృష్ణ, పరశురాములు, రాంబాబు, వంశీ, గణేశ్, సోమ మాధవి, పట్ల మల్లయ్య పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న నర్సింహులపేట ఎస్సై సురేశ్

పోటీలను ప్రారంభిస్తున్న మరిపెడ ఎస్సై సతీష్

కుష్టువ్యాధి నివారణకు ప్రత్యేక చర్యలు

మందులు పంపిణీ చేస్తున్న వైద్యాధికారి కవిత

దంతాలపల్లి, జనవరి 11: కుష్టువ్యాధి నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని పీహెచ్‌సీ డాక్టర్ కవిత అన్నారు. వ్యాధిగ్రస్తులకు స్థానిక పీహెచ్‌సీలో శనివారం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ దంతాలపల్లి, నర్సింహులపేట మండలాల్లో ఇంటింటా సర్వే నిర్వహించి 22మంది నుంచి రక్తనమూనాలు సేకరించినట్లు తెలిపారు. వారిలో ఇద్దరిని వ్యాధిగ్రస్తులుగా గుర్తించామన్నారు. మొదటి దశలోనే సరైన వైద్యం అందిస్తే పూర్తిగా నివారించవచ్చన్నారు. వనాకర్‌రెడ్డి, భీమానాయక్, సుజాత, సత్యనారాయణ, శ్రీనివాస్ ఉన్నారు.

సూరతండా యువకుడికి టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఉద్యోగం

అజ్మీరా కల్యాణ్

కురవి, జనవరి 11: మండలంలోని నల్లెల్ల శివారు సూరతండాకు చెందిన అజ్మీరా కల్యాణ్ టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ ఉద్యోగం సాధించాడు. ఈనెల 8వ తేదీన పరీక్ష ఫలితాలు వెలువడగా అర్హత సాధించాడు. అజ్మీరా వీరన్న, భారతి దంపతుల చిన్న కుమారుడైన అతడు మోద్గులగూడెంలో పదో తరగతి వరకు, భద్రాచలం జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా, మంథని జేఎన్‌టీయూలో బీటెక్, ఉస్మానియాలో ఎంటెక్ పూర్తిచేశాడు. టౌన్ ప్లానింగ్, బిల్డింగ్ ఓవర్సీస్ (టీపీబీవో) పరీక్ష రాసి తొలి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించాడు.

35క్వింటాళ్ల ధాన్యం చోరీ

నెల్లికుదురు, జనవరి 11 : మండలంలోని మేచరాజుపల్లిలో శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధాన్యాన్ని చోరీ చేశారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మహ్మద్ జిలానీ తన వ్యవసాయ పొలంలో పండిన ధాన్యాన్ని ఎండబోశాడు. శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు 35 క్వింటాళ్లు (70 బస్తాలు) దొంగిలించారు. వీటి విలువ మార్కెట్ ధర ప్రకారం రూ.70వేలు ఉంటుంది. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తండా బిడ్డలను టార్గెట్ చేసిన రేవంత్

- జర్నలిస్ట్ రాజ్‌కుమార్‌ను విడుదల చేయాలి
- ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భీమానాయక్

సమావేశంలో మాట్లాడుతున్న లంబాడా హక్కుల పోరాటం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భీమానాయక్

తొర్రూరు: జర్నలిస్ట్ రాజ్‌కుమార్ అక్రమ అరెస్ట్ నిరసిస్తూ ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మహబూబాబాద్ రూరల్, జనవరి 11: సీఎం రేవంత్‌రెడ్డి లంబాడా బిడ్డలను టార్గెట్ చేస్తున్నాడని లంబాడా హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ భీమానాయక్ అన్నారు. శనివారం పట్టణంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకుర్తి జర్నలిస్ట్ సురేష్‌నాయక్ ఇటీవల సోషల్ మీడియాలో ఎమ్మెల్యేను ప్రశ్నించినందుకు ఎస్సై చేతిలో లాఠీ దెబ్బలు తిన్నాడని, ఇప్పుడు అతడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వీడియోలు చేస్తున్నాడని అక్రమంగా అరెస్ట్ చేశారని తెలిపారు. నిజాలను నిర్భయంగా రాసే జర్నలిస్ట్‌లను పోలీసులతో అరెస్ట్ చేయించడం దుర్మార్గమని, దీన్ని ప్రజాస్వామికవాదులు తీవ్రంగా ఖండించాలన్నారు. రాజ్‌కుమార్ ఏ పోలీస్ స్టేషన్‌లో ఉన్నాడో చెప్పకుండా కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. జర్నలిస్ట్ రాజ్‌కుమార్‌ను వెంటనే విడుదల చేయకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. బానోత్ విష్ణు, రాందాస్‌నాయక్, శ్రీను, నరసింహానాయక్, శివవర్మ, మంగీలాల్, సోమాజీనాయక్, కిరణ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు మానుకోవాలి

తొర్రూరు: కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులు మానుకోవాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు డిమాండ్ చేశారు. శనివారం తొర్రూరు బస్టాండ్ వద్ద ఖమ్మం–వరంగల్ జాతీయ రహదారిపై జర్నలిస్ట్ రాజ్‌కుమార్ అక్రమ అరెస్టును నిరసిస్తూ ధర్నా చేసి మాట్లాడారు. జర్నలిస్టులను అక్రమ అరెస్టులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. జర్నలిస్ట్ రాజ్‌కుమార్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయకపోవడంపై ప్రజల అభిప్రాయాలను తెలియజేస్తున్న జర్నలిస్టులపై కేసులు పెడితే తెలంగాణ సమాజం తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సీతారాములు, ఐలయ్య, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ అంజయ్య, నాయకులు సోమేశ్వర్‌రావు, శ్రీనివాస్, సుధీర్, సంజయ్, రఘు, లింగన్నగౌడ్, ఆశయ్య, ప్రదీప్‌రెడ్డి, భాస్కర్‌రావు, పటేల్‌నాయక్, కాలునాయక్ పాల్గొన్నారు.

నేడు ముగ్గుల పోటీలు

డోర్నకల్, జనవరి 11: సంక్రాంతి పండుగ సందర్భంగా డోర్నకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం జడ్పీహెచ్ఎస్ ఆవరణలో ఉదయం 10గంటలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మధు, సెక్రటరీ కాలా యశోధర్ జైన్, ట్రైజరర్ కందుల మధు ఓ ప్రకటనలో తెలిపారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతోపాటు పాల్గొన్న మహిళలందరికీ కన్సోలేషన్ బహుమతులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం

ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ వీరన్న

డోర్నకల్, జనవరి 11: డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలో జడ్పీహెచ్ఎస్ నుంచి బుద్ధారం రోడ్డు వరకు 18, అంబేద్కర్ నగర్‌లో 22 హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయగా మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న శనివారం ప్రారంభించారు. మాదా శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది గోపాల్ పాల్గొన్నారు.

టెక్నికల్ కోర్స్ సర్టిఫికెట్ పరీక్షలు ప్రశాంతం

మహబూబాబాద్ రూరల్, జనవరి 11 : జిల్లాలో లోయర్, హయ్యర్, ఎంబ్రాయిడరీ టెక్నికల్ కోర్స్ సర్టిఫికెట్ పరీక్షలు ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాల, జీపీఎస్ పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం ప్రశాంతంగా జరిగాయని డీఈఓ రవీందర్‌రెడ్డి తెలిపారు. తొలిరోజు 336 మంది అభ్యర్థులకుగాను 252 మంది హాజరు కాగా, 91 మంది గైర్హాజరైనట్లు పేర్కొన్నారు.

'అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు'

బయ్యారం, జనవరి 11: అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులు వేల్పుల శ్రీను, వెంకన్న మరో వర్గం నాయకుడు రామ్మూర్తిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం వారు బాలాజీపేటలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీ వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న రామ్మూర్తిని బహిష్కరించటంతో తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని అన్నారు. ఆయన పార్టీని అడ్డం పెట్టుకొని అవినీతికి పాల్పడుతూ, పార్టీలో వర్గాలను పోత్సహిస్తూ పార్టీని దెబ్బ తీస్తున్నాడని తెలిపారు. ఇలాంటివి మానుకోకుంటే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

క్రీడల్లోనూ రాణించాలి

కేసముద్రం, జనవరి 11 : చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి అన్నారు. తన తండ్రి చెన్న కృష్ణారెడ్డి, సోదరుడు పురుషోత్తంరెడ్డి జ్ఞాపకార్థం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్రస్థాయి మోడ్రన్ కబడ్డీ పోటీల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్రీడల ప్రాముఖ్యతను గుర్తించి క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మున్సిపాలిటీగా ఏర్పాటు కానున్న కేసముద్రం అభివృద్ధికి కృషిచేస్తానని చెప్పారు. ఎంపీ బలరాంనాయక్, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ మర్రి రంగారావు, మాజీ ఎమ్మెల్సీ సావిత్రమ్మ, సింగిల్ విండో వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్‌రావు, అంబటి మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రేషన్ కార్డులు మంజూరు చేయాలి

కురవి, జనవరి 11: కాంగ్రెస్ ప్రభ